ప్రజాశక్తి

మంగళవారం 14 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ప్రజారక్షణ భేరి

బహిరంగ సభకు తరలిరండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజలతో మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరి బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. ఆదివారం బాపట్ల మండలం, కుక్కలవారిపాలెంలో ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌక డిపోల ద్వారా అందించే రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు సరఫరా చేస్తామన్న ప్రభుత్వం కందిపప్పు సరఫరాను నిలిపేసిందన్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిరుపేద ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరవ్వాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నూతనపాటి కోటేశ్వరరావు, వై.భాస్కరరావు, సిఐటియు నాయకులు శరత్, సామేలు, పార్టీ నాయకులు తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

దున్నేసిన శ్మశానభూమి

గిరిజనుల శ్మశానం దున్నేశారు..

భూ భక్షకులా..రక్షకులా.?

- భూవివాదాలకు మరింత ఆజ్యం పోస్తున్న వైసిపి నేతల జీపీఏలు
- దుమారం రేపుతున్న మండవవారిపాలెం భూమికి జీపీఏ వ్యవహారం
- రక్షించమంటే జోక్యం చేసుకున్నామంటూ మేయర్ విచిత్ర వాదన
- బాలినేని రాజకీయ భవితవ్యానికి సవాలుగా మారిన భూ వ్యవహారాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

భూ కబ్జాలు ఆగడం లేదు. ఒక వైపు సిట్ దర్యాప్తు సాగిస్తోంది. నకిలీ పత్రాలతో ఆస్తులకు ఎసరు పెడుతున్న వారిని అరెస్టు చేస్తున్నారు. కేసులతో పాటు నిందితుల సంఖ్య కూడా పెరుగుతోంది. అదే సమయంలో కోట్లాది రూపాయల విలువైన భూములను కాజేసే యత్నాలు కూడా ముమ్మరంగానే సాగుతు న్నాయి. తాజాగా మండువారిపాలెంలో 14 ఎకరాలకు వైసిపి నేతలు నేరుగా జీపీఏ చేయిం చుకున్నారు. మేయర్ భర్త పేరుతో 7 ఎకరాలు జీపీఏ చేశారు. ప్రభుదాస్ అనే వ్యక్తి పేరుతో మరో 7 ఎకరాలు జీపీఏ చేయడం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. ఇందులో 7 ఎకరాల్లో నేరుగా మేయర్ భర్త పేరుతోనే ఉండటంతో ఆమె పాత్ర ఏమిటో విదితమైంది. మరో ఏడు ఎకరాలకు మున్సిపల్ ప్రజాప్రతినిధి తెరచాటున ఉండి బినామీ పేరున జీపీఏ చేయించారనే ఆరోపణలున్నాయి.

వాస్తవానికి అద్దంకికి చెందిన బ్రాహ్మణులకు సంబంధించి నదిగా ఉన్న ఈ భూములకు సంబంధించి వీరికి జీపీఏ ఇచ్చారంటే వాటికి నిజంగా రక్షణ ఉంటుందా? అనేదీ ఆలోచించాలి. వీరికి ఎందుకు జీపీఏ చేస్తారు? అన్నది ఇపుడు పెద్ద ప్రశ్న. వీరికీ, అద్దంకికి చెందిన బ్రాహ్మణులకు ఏ మాత్రం సంబంధం లేదు. ఈ కుటుంబం నుంచి ఒకరిని సృష్టించారని, అతనితో జీపీఏ చేయించారనే ఆరోపణలున్నాయి. వీళ్లకు జీపీఏ చేయాల్సిన అవసరం ఏముందనేదీ ప్రశ్న. ఈ భూమిని కాజేసేందుకు చాలా కాలంగా యత్నాలు సాగుతున్నాయి. తెరచాటు అన్ని వ్యవహారాలూ నడుస్తున్నాయి. ఇది పార్టీల్లోనూ చర్చ సాగుతోంది. ఇక్కడున్న 14 ఎకరాలకు ఎసరు పెట్టారనే చర్చ చాలాకాలంగా ఉంది. ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఇక ఈ వ్యవహారంపై మేయర్ సుజాత స్పందిస్తూ ఆ భూమికి చెందిన యజమాని కౌలు చెల్లించడం లేదని.. అందుకే రక్షించాలని తమను ఆశ్రయించారని కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. ఈమె భర్త పేరుతో జీపీఏ ఇస్తే ఆ భూమికి రక్షణ ఉంటుందా? ఇలా ప్రవేటు పంచాయితీలు చేసేటప్పుడు ఇక ప్రభుత్వ వ్యవస్థలు ఎందుకు? కోర్టులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఎందుకు? అన్నదే ప్రశ్న. ప్రజాప్రతినిధులుగా ఉన్న నేతలు ప్రజల ఆస్తులను రక్షించడానికా? లేదా కైంకర్యం చేయడానికా.? అనేది సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇలా ప్రైవేటు వ్యక్తుల భూముల వ్యవహారాల్లో తలదూర్చడం కొత్త వివాదాలకు తావివ్వడమే.. చట్టవ్యతిరేక చర్యలుగానే భావించాలి. గతంలో జీపీఏ అంటే ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తులు తమ భార్యలు, ఇతర కుటుంబసభ్యులకు చేస్తారు. వారికి ఈ ఆస్తులను విక్రయించే అవకాశం వస్తుంది. ముక్కూమొఖం తెలియని వ్యక్తులు వచ్చి ఇక్కడున్న వైసిపి నేతలకు జీపీఏ చేయడం అంటే ఎవరైనా నమ్మే పనేనా? అనేది ఆలోచించాలి. రాజీవ్‌నగర్‌లోనూ ఇలాంటి వ్యవహారమే నడిచింది. ఇక్కడా బాధితులకు న్యాయం పేరుతో జీపీఏ తెరపైకి వచ్చింది. ఇది కూడా కైంకర్యం వ్యవహారమే. ఏదేమైనా వైసిపి నేతలు తమ పేర్లపైనా, బినామీల పేర్లపైనా జీపీఏలు చేయించుకుంటున్నారు. ఇది కూడా అసలైన హక్కుదారులా? కాదా? అనేదీ చూడాలి. ఇక చాలా భూవివాదాలకు రిజిస్ట్రేషన్ కార్యాలయం వేదికగా మారింది. ఇక్కడ పత్రాలు, హక్కుదారులు, ▶ 2లో

చేపల కోసం వెళితే..

బంగారు నాణేలు చిక్కాయి..

గిరిజనులకు దొరికిన బంగారు నాణేలు

- చెంచు గిరిజనుడికి దొరికిన ఐదుకు పైగా పురాతన బంగారం బిళ్లలు
- ఆ ప్రాంతం తెలంగాణా కిందకు వస్తుందంటున్న అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలో గల పునరావాస చెంచు కాలనీలో నివసించే కుడుముల పోతున్న అనే వ్యక్తికి పురాతన బంగారపు నాణేలు దొరికాయి. పదిహేను రోజుల క్రితం దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని పాలంక సమీపంలో గల కష్ణా నదికి పునరావాస కాలనీకి చెందిన నాగరాజు, ఘంటోడు, జుట్టోడు, గురవయ్య, బయన్నలతో కలిసి పోతన్న చేపల వేటకు వెళ్లాడు. కృష్ణానది అవతల ఒడ్డున ఉన్న అచ్చమ్మకుంట సమీపంలో చేపల కోసమని వల వేసి తీస్తుండగా ఒక చేప ఎరిగి గట్టున పడింది. ఆ చేపను పట్టుకునే పట్టుకునే ప్రయత్నంలో వారికి ఒక బంగారు నాణెం కనిపించింది. దీంతో వారు అక్కడ మట్టిని తోడగా కొన్ని బంగారు నాణేలు ఉండడంతో వాటిని గుట్టుగా ఇంటికి తీసుకొచ్చారు. వీరిలో ఇద్దరు రెండు బంగారు నాణేలను యర్రగొండపాలెంలో చెరొకటి చొప్పున ఒక్కొక్కటి రూ.20 వేలు చొప్పున విక్రయించినట్లు తెలిసింది. ఈ విషయం పునరావాస కాలనీలోని కొందరికి తెలిసింది. అది కాస్తా ఆ నోటా..ఈనోటా పడి చివరకు అటవీ శాఖాధికారులకు తెలిసింది. దీంతో గంజివారిపల్లి అటవీ శాఖ వారు వీరిని యర్రగొండపాలెంలోని అటవీ శాఖ కార్యాలయానికి పిలిపించి విచారించారు. గిరిజన నాయకుల పూచీకత్తుపై వారిని ఇంటికి పంపించారు. ఈ విషయంపై గంజివారిపల్లి అటవీ శాఖాధికారి సుబ్బారావును వివరణ కోరగా బంగారు నాణేలు దొరికిన ప్రదేశం తమ పరిధిలోనిది కాదన్నారు. అది తెలంగాణ రాష్ట్రం కిందకు వస్తుందని తెలిపారు. అయినా విచారిస్తున్నామని చెప్పారు. చెంచులకు దొరికిన బంగారు నాణేలపై రోమ్ కాలం నాటి న్యూరో చక్రవర్తి బొమ్మ ముద్రించి ఉంది.

మమ్మల్ని వేధించొద్దు..

కుడుముల పోతున్న, పునరావాస చెంచు కాలనీ

పేదరికంలో ఉన్న తమ కుటుంబానికి ఈ బంగారు నాణేలు ఆసరాగా ఉంటా యని నేను భావిస్తున్నాను. మాకు దొరికిన ఐదు నాణేలతో మేము కోటీశ్వరుల మేం కాము. మా నిరుపేద కుటుంబాన్ని బంగారు నాణేల కోసం అధికారులు ఎవరూ వేధించవద్దు.

పేదలకు దుస్తులు, స్వీట్లు, క్రాకర్స్ అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పేదల ఇళ్లల్లో

'పండగ' తెచ్చిన కలెక్టర్

100 కుటుంబాలకు పైగా దుస్తులు, క్రాకర్స్ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు

రెక్కాడితేగానీ డొక్కాడని కడు పేద కుటుంబాలలో దీపావళి కాంతులు నింపేందుకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ వ్యక్తిగతంగా ముందుకు వచ్చారు. ఒంగోలు నగరంలోని బలరాంకాలనీలో నివసిస్తూ చిత్తుకాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న 100కుపైగా కుటుంబాలకు దీపావళిని పురస్కరించుకొని ఆదివారం తన సొంత డబ్బులతో చీరలు, పంచెలు, ధోవతీలు, స్వీట్లు, దీపావళి క్రాకర్స్‌ను కుటుంబసభ్యులతో కలిసి పంచిపెట్టారు. స్థానిక వద్ధాశ్రమంలో ఉంటున్న 10 మంది వద్ధులకు కూడా వీటిని అందించారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి, తదితరులు ఉన్నారు.

భూ భక్షకులా..రక్షకులా.?

(మొదటిపేజీ తరువాయి)

లింకు డాక్యుమెంట్లు అన్నీ క్షుణ్ణంగా పరిశీలన చేయడం మాత్రం అన్ని రిజిస్ట్రేషన్లలో జరగడం లేదు. ఇప్పుడు పోలీసులకు అందిన అనేక కేసుల్లో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారు. వీలునామాలు, పూర్వీకుల నుంచి వచ్చినట్లుగా దొంగ సర్టిఫికేట్లు ఇవ్వడం, ఏదో చేతిరాతలతో వీలునామాలు వంటి వాటిపై అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు చేశారు. వీటిని పట్టుకొని నకిలీగాళ్లు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. కోర్టులో కేసు ఉండగా నిజమైన హక్కుదారుడు కూడా ఏమీ చేయలేని దైన్యస్థితికి నెట్టబడుతున్నాడు. చాలా భూములకు సంబంధించిన వివాదాలకు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులే కీలకంగా ఉన్నారు. ఇలాంటి వాటిల్లో భారీగానే ముడుపులు ముట్టాయనే విమర్శలు పెద్దఎత్తున వస్తున్నాయి. కొన్ని కేసుల్లో చోటుచేసుకున్న తప్పిదాలకు శాఖాపరమైన చర్యలు రిజిస్ట్రేషన్ అధికారులపైనా తీసుకోవాల్సి ఉంది. తాజాగా మండువారిపాలెం జీపీఏ వ్యవహారం రెండు రాజకీయపార్టీల నడుమ ఆరోపణల యుద్ధానికి తెరతీసింది. రాజకీయంగానూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యానికి ఈ సంఘటనలు సవాలుగా మారాయి. అన్నీ ఆయన మెడకు చుట్టుకుంటున్నాయి. ఈ జీపీఏల వ్యవహారం ఆయనకు తెలుసా? లేదా? అనేదీ పెద్ద చర్చగా మారింది. నిజంగా తెలియకపోయినా.. తెలిసినా.. ఈ వ్యవహారంలో పాత్రధారులందరూ వైసిపి నేతలే. దీంతో ఆయన మెడకే అంతిమంగా చుట్టుకుంటున్నాయి. 'నకిలీ' విషయాలపై ఆయన స్పష్టంగానే చెప్పారు. అందరిపైనా కేసులు పెట్టాలన్నారు. పోలీసులే కొన్ని ఫిర్యాదుల్లో ఇంకా కేసులు నమోదు చేయడం లేదని బాధితులు చెబుతున్నారు. ఏదేమైనా ఖాళీగా ఉన్న భూములకు అంటే యజమానులు ఇక్కడ లేని విషయాన్ని గుర్తించి వాటిని కాజేసేందుకు జీపీఏలను అడ్డుపెట్టుకుంటున్నారు. భూములను రక్షించడానికి అంటూ కొత్త వాదనలు తెస్తున్నారు. వాటిని అమ్ముకునే హక్కు ఉన్నందున నిదానంగా విక్రయాలు చేసుకొని రూ.కోట్లు సొమ్ము చేసుకునేందుకు పన్నాగం పన్నారు. ఒంగోలులో భూములకు రక్షణ ఎండమావిగానే మారింది.

మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

పౌష్టికాహారం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -శింగరాయకొండ

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాగుంట రాఘవరెడ్డి యూత్ ఫోర్స్, మోటుపల్లి కిషోర్ మిత్రబందం ఆధ్వర్యంలో సోమరాజుపల్లి గిరిజన కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు బాలింతలకు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా యువత పోషకాహార లోపంతో ఉన్న గిరిజన కాలనీకి చెందిన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రిజ్వానా, న్యాయ సేవా సహాయకుడు పంతగానీ వెంకటేశ్వర్లు, మాగుంట రాఘవరెడ్డి యూత్ ఫోర్స్ సభ్యులు గోకుల కష్ణ, మిరియం శ్రీకాంత్, నవీన్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలు లోని మాగుంట కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల విఠలాపురం సర్పంచి మారం ఇంద్రసేనారెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవి. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు పులి బ్రహ్మారెడ్డి, అశోక్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వాకా కోటిరెడ్డికి వరికూటి నివాళి

నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి - టంగుటూరు

వైసిపి సీనియర్ నాయకులు వాకా బాలకష్ణారెడ్డి తండ్రి వాకా కోటిరెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు కోటిరెడ్డి మృతదేహాన్ని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైస్‌ఆర్‌టిఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, వైసిపి నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి, మన్నం వెంకయ్య, గ్రామ ఉప సర్పంచి కాకుమాని సుబ్బారావు తదితరులు ఉన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ముప్పాళ్ల గ్రామంలో జగనన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ వారా వీర్రాజు మాట్లాడుతూ పేద ప్రజలకు నిత్యం తోడుగా ఉండే జగనన్న ఆలోచనలకు అనుగుణంగానే తాము కూడా పేదలకు, వద్ధులకు అండగా ఉండాలని ఉద్దేశ్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఫౌండేషన్ ద్వారా బాలినేని ఆశీస్సులతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్ లోనూ నాగులుప్పలపాడు మండల ప్రజలకు అవసరమైన సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. తొలుత గ్రామంలోని వైఆర్‌ఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గ్రామ నాయకులు జెట్టి శ్రీనివాసరావు, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, **VENKATA LAKSHMI DEVI** is Wife of No: **15496441L**, Rank: **DFR**, Name: **SRINIVASA REDDY KANDULA,** Unit: 83 ARMD, residing at Penchikalapadu Village, Mokshagundam Post, Bestavaripeta Tehsil, Prakasam District - 523334, Andhra Pradesh. have changed my Name from **VENKATA LAKSHMI DEVI** to **KANDULA VENKATA LAKSHMI DEVI** and Date of Birth from **04-05-1990** to **01-01-1989** as per affidavit dated 11-11-2023 before public Notary,Giddalur.

పాస్‌పోర్టు పోయినది

ప్రకాశం జిల్లా, ఒంగోలులోని రాజీవ్‌నగర్, 5వ లైను, శ్రీ గురు సాయి అపార్ట్‌మెంట్స్, ఫాట్ నెం.304, చెందిన **బోనగుంట శ్రీనివాసులు** అలియాస్ **బోనుగుంట శ్రీనివాసులు,** తండ్రి :లేటు సుబ్బరామయ్యకు చెందిన పాసుపోర్టు తేది: 06.11.2023న ఒంగోలులోని రాజీవ్‌నగర్ నుండి నార్త్ బైపాస్ సెంటర్‌కు వెళుతుండగా గడువు ముగిసిన **పాసుపోర్టు** నెంబరు **G4092073** పోయింది. ఇప్పటి వరకు వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల తమకు సమాచారం అందించాలని మనవి. ఇట్లు: **బోనుగుంట శ్రీనివాసులు,** తండ్రి: లేటు సుబ్బరామయ్య, ఫోన్ నెంబరు : **99857 11434.**

సంజీవయ్యకు సతీవియోగం

దర్శి : దర్శి మాజీ ఎంపీపీ పూసల సంజీవయ్య సతీవియోగం కలిగింది. ఆయన సతీమణి తిరుపతమ్మ(70) గుండె పోటుతో సోమవారం మృతి చెందింది. తిరుపతమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపాపారవు, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సిపిఎం డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, మాజీ ఎంపిపి బాలయ్య, మాజీ సర్పంచ్ గురవయ్య తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

వైసిపిని ఓడించాలి

వెలిగండ్ల : టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్ ముల్లా తెలిపారు. జనసేన, టిడిపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీపావళి వేడుకల్లో అపశ్రుతి

నిప్పురవ్వలు పడి రెండు పూరిళ్లు దగ్ధం..

ప్రజాశక్తి-బాపట్ల

అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న పూరిళ్లు

దీపావళి బాణాసంచా కాల్చుతున్న సందర్భంలో వాటి నుండి నిప్పురవ్వలు ఎగిరిపడటంతో రెండు చోట్ల రెండు పూరిళ్లు దగ్ధమైన ఘటన బాపట్ల పట్టణంలో ఆదివారం రాత్రి జరిగింది. బాపట్ల అగ్నిమాపక కేంద్రం అధికారి వై.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో 11వ వార్డు గులాం హుస్సేన్ తోటలో స్థానికులు బాణసంచా పేల్చే క్రమంలో నిప్పురవ్వలు పడి వీరమల్లు చంద్రమౌళికి చెందిన ఒక పూరిల్లు దగ్ధమైంది. రూ.30 వేలు నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. పట్టణంలో ఎస్‌ఎన్‌పి అగ్రహారంలో ఎంవి సత్యనారాయణకు చెందిన పూరింటిపై కూడా స్థానికులు కాల్చే బాణాసంచా నిప్పురవ్వలు పడి జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో వస్తువులతో కలిపి మొత్తం రూ.లక్షా 90 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 412/2021

తిరుమలకొండ గుర్రయ్య ..వాది

వర్సస్

తమ్మిశెట్టి వెంకటయ్య చనిపోతే ఆయన వారసులు
తమ్మిశెట్టి వెంకటలక్ష్మమ్మ వగైరాలు ..ప్రతివాదులు

To,

ప్రతివాదులు :

D1) తమ్మిశెట్టి వెంకటలక్ష్మమ్మ భర్త లేట్ వెంకటయ్య, వయస్సు 50 సంవత్సరాలు.

D2) తమ్మిశెట్టి నారాయణ తండ్రి లేట్ వెంకటయ్య, వయస్సు 30 సంవత్సరాలు.

D3) తమ్మిశెట్టి నరేంద్ర తండ్రి లేట్ వెంకటయ్య, వయస్సు 27 సంవత్సరాలు.

D4) తమ్మిశెట్టి వెంకట నారాయణ తండ్రి లేట్ వెంకటయ్య, వయస్సు 26 సంవత్సరాలు.

పై ప్రతివాదులందరి చిరునామా :

తాతిరెడ్డి పల్లి గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 14-11-2023 వ తేదీ వాయిదావున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయం గా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 13-11-2023 ఇట్లు

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.గిరి. MA.,LLB.,D.Agril,
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.245/2023

ఇన్

ఓ.యస్.నెం.736/2021

మధ్యలో
అన్ను కల్పన ....డి.హెచ్.ఆర్
మరియు
రావిపాటి కోటేశ్వరరావు ... జె.డి.అర్

To

రావిపాటి కోటేశ్వరరావు, తండ్రి వెంకయ్య,
నివాసం - డోర్ నెం.46-130-59, 3వ లైన్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు రోడ్డు, పేర్నమిట్ట
గ్రామము, సంతనూతలపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

జప్తు నోటీసు

పై నంబరు ఇ.పి.లో పై నంబరు పిటీషనర్/డి.హెచ్.ఆర్. నీ స్వార్జితపు ఆస్తి అయిన ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని జప్తు చేసి ఇ.పి. బాకీ రాబట్టుకొను నిమిత్తం పై నంబరు ఇ.పి.ని నీ మీద దాఖలు చేయగా, గౌరవనీయులైన పై కోర్టువారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తుపరచి మరియు నీకు కూడా నోటీసును జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కానీ నీకు కోర్టు ద్వారాను, మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను, పై విషయము తెలియజేస్తూ నోటీసులు పంపిననూ అవి అనివార్య కారణముల వలన నీకు చేరుట లేదు. కావున పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 15-11-2023న ఉదయం 10:30 గం.లకు గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒంగోలు వారి ఎదుట నీవు స్వయముగా హాజరై నీ ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కాని తెలుపుకోగలరు. లేనియెడల నీ పరోక్షమున పై నంబరు ఇ.పి.ని. పై కోర్టువారు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

Prakasam District Registration - Santhanuthalapadu Sub Registry - Santhanuthalapadu Mandal - Pernamitta Village Limits Industrial Estate Area - Plot No.20 as per Layout Plan - An extent of 2178 Sq.fts or 242 Sq.yards or 30 Gadies and 2 Sq.fts Site in which G+1 Storied R.C.C. Building constructed, belongs to the J.D.R. sisutated in Sy.No.99/1A, is bounded by on:-

East :30 feet width Road-66 feets in this side.
South : Plot No.21-33 feets in this side.
West : Plot Nos.18&19-66 feets in this side.
North :30 feets witdh Road - 33 feets in this side.

Within the above boundaries an extent of 2178 Sq.feets or 242 Sq.yards or 30 Gadies and 2 Sq.fts site in which G+1 stroried R.C.C. Building constructed.

// పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : **15-11-2023.**
ఒంగోలు
తేది: **13-11-2023.** ఇట్లు

కాసు అంజిరెడ్డి,
న్యాయవాది, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్: **9440591544.**

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.231/2023

ఇన్

ఓ.యస్.నెం.658/2021

మధ్యలో
అన్ను వెంకటరావు ....డి.హెచ్.ఆర్
మరియు
రావిపాటి కోటేశ్వరరావు ... జె.డి.అర్

To

రావిపాటి కోటేశ్వరరావు, తండ్రి వెంకయ్య,
నివాసం - డోర్ నెం.46-130-59, 3వ లైన్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు రోడ్డు, పేర్నమిట్ట
గ్రామము, సంతనూతలపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

జప్తు నోటీసు

పై నంబరు ఇ.పి.లో పై నంబరు పిటీషనర్/డి.హెచ్.ఆర్. నీ స్వార్జితపు ఆస్తి అయిన ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని జప్తు చేసి ఇ.పి. బాకీ రాబట్టుకొను నిమిత్తం పై నంబరు ఇ.పి.ని నీ మీద దాఖలు చేయగా, గౌరవనీయులైన పై కోర్టువారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తుపరచి మరియు నీకు కూడా నోటీసును జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కానీ నీకు కోర్టు ద్వారాను, మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను, పై విషయము తెలియజేస్తూ నోటీసులు పంపిననూ అవి అనివార్య కారణముల వలన నీకు చేరుట లేదు. కావున పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 15-11-2023న ఉదయం 10:30 గం.లకు గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఒంగోలు వారి ఎదుట నీవు స్వయముగా హాజరై నీ ఆక్షేపణలు కానీ, అభ్యంతరములు కాని తెలుపుకోగలరు. లేనియెడల నీ పరోక్షమున పై నంబరు ఇ.పి.ని. పై కోర్టువారు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE

Prakasam District Registration - Santhanuthalapadu Sub Registry - Santhanuthalapadu Mandal - Pernamitta Village Limits Industrial Estate Area - Plot No.20 as per Layout Plan - An extent of 2178 Sq.fts or 242 Sq.yards or 30 Gadies and 2 Sq.fts Site in which G+1 Storied R.C.C. Building constructed, belongs to the J.D.R. sisutated in Sy.No.99/1A, is bounded by on:-

East :30 feet width Road-66 feets in this side.
South : Plot No.21 - 33 feets in this side.
West : Plot Nos18&19-66 feets in this side.
North :30 feets witdh Road-33 feets in thisside.

Within the above boundaries an extent of 2178 Sq.feets or 242 Sq.yards or 30 Gadies and 2 Sq.fts site in which G+1 stroried R.C.C. Building constructed.

// పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : **15-11-2023.**
ఒంగోలు,
తేది: **13-11-2023.** ఇట్లు

కాసు అంజిరెడ్డి,
న్యాయవాది, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్: **9440591544.**

యాజమాన్యం తప్పిదం వల్లే కార్మికుడు మృతి !

ప్రజాశక్తి-బల్లికురవ

బల్లికురవ ఇంపీరియల్ గ్రానైట్ క్వారీలో ఈనెల 11న జరిగిన ప్రమాదంలో తిప్పన గురప్ప (43) అనే కార్మికుడు మృతి చెందిన విషయంలో క్వారీ యాజమాన్యం తప్పిదంవల్లే జరిగిందని సహ కార్మికులు అంటున్నారు. భూమికి సుమారు 150 అడుగుల ఎత్తులో క్వారీ పనులు జరుగుతుండగా ఆ ప్రాంతంలో సరైన భద్రతా చర్యలు చేపట్టకపోవటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. 150 అడుగుల ఎత్తులో క్వారీ పనులు జరిగేటప్పుడు క్వారీ అంచున రోప్ రైలింగ్ లాంటి భద్రతా చర్యలు చేపట్టక పోవటం వల్ల ఈ ఘటన చోటు చేసుకుంది. క్వారీలో 18 సంవత్సరాల అనుభవంతో పని చేస్తున్న ఈ కార్మికుడు ప్రమాదానికి గురయ్యాడంటే క్వారీలో భద్రతా ప్రమాణాలు ఏ మేరకు ఉన్నాయో అర్థమవుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే మైనింగ్, భద్రత అధికారులు ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదం ఏవిధంగా జరిగింది అనే కోణంలో విచారణ



ప్రమాదం జరిగిన ప్రదేశం

చేపట్టాలి. ఎలాంటి విచారణ చేపట్టకుండానే క్వారీ యాజమాన్యం యధాతథంగా పనులు కొనసాగిస్తున్నారు. కేంద్ర భద్రత అధికారి అయిన డి.డి.ఎం.ఎస్ కె.జ్ఞానేశ్వర్ క్వారీని సందర్శించారే కానీ అక్కడ ప్రమాదం ఎందుకు చోటు చేసుకుందనే విషయాలను పరిశీలించకుండానే వెళ్ళిపోయారు. రాష్ట్ర ప్రభుత్వ మైనింగ్ అధికారులు ఘటన ప్రదేశాన్ని సందర్శించలేదు. అధికార యంత్రాంగం ఇలాగే కొనసాగితే క్వారీలో ప్రమాదాలు ఇలాగే కొనసాగుతూనే ఉంటాయి. ప్రతి సంవత్సరం క్వారీ ప్రమాదాల నివారణపై వారోత్సవాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని క్వారీలపై దృష్టి సారించి భద్రత ప్రమాణాల విషయాలలో నిక్కచ్చిగా వ్యవహరిస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

బెల్లం ఊటను స్వాధీనం చేసుకున్న పోలీసులు

400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రకాశం-కొమరోలు

మండలంలోని అల్లినగరం అటవీ ప్రాంతంలో (ప్రకాశం-కడప జిల్లాల బోర్డర్) నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో గిద్దలూరు ఎస్ఈబి ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని దరిమడుగు గ్రామంలో ఉన్న ఒక రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పెద్ద ఎత్తున పేకాట జరుగుతున్నట్లు సోమవారం మార్కాపురం గ్రామీణ పోలీసులకు సమాచారం రాగా గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ సిబ్బందితో కలిసి ఈ పేకాట శిబిరంపై దాడి చేశారు. ఎస్సై ఎం.వెంకటేశ్వరనాయక్ తెలిపిన వివరాల ప్రకారం దరిమడుగు గ్రామ నడిబొట్టులో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి చెందిన కార్యాలయంలో పేకాట జరుగుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో ఈ పేకాట శిబిరంపై దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 1.37లక్ష నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎవరైనా కోడి పందేలు, పేకాట వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ హెచ్చరించారు.

జూదరులతో ఎస్ఐ

బోల్తా పడిన సిలెండర్ల లారీ

గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం, బోడవాడ వద్ద నిండు ఇండేన్ గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా పడింది. 342 గ్యాస్ సిలిండర్లతో కొండపల్లి నుంచి ఇంకొల్లు వెళుతుండగా మార్గ మధ్యంలో ఈప్రమాదం జరిగింది. ఆటోని తప్పించి బోయి లారీ బోల్తా పడినట్లు డ్రైవర్ తెలిపారు. ఈఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, చీరాల అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సిలండర్ల నుంచి ఎలాంటి గ్యాస్ లీక్ కావడం లేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. గ్యాస్ సిలండర్లన్ని మరొక లారీలో జాగ్రత్తగా లోడ్ చేసేటప్పుడు తగు జాగ్రత్త వహిస్తామన్నారు.

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం తాటిచెర్ల మోటులోని పెట్రోల్ బంకు సమీపంలో అదుపుతప్పి కారు బోల్తా పడటంతో నలుగురికి గాయాలు, గాయపడిన వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారి నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు. ఏరువా గోపాలకృష్ణ కుటుంబ సభ్యులతో నంద్యాల నుంచి గుంటూరు వెళుతుండగా తాటిచెర్ల వద్ద డ్రైవర్ ఓవర్ స్పీడు, కునుకు తీయడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు తెలిపారు ఇంకా పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

బియ్యం తూకాల్లో దగా

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని కిరాణా దుకాణాలలో బియ్యం 26 కేజీలు ఉండవలసి ఉండగా కిరాణా షాపు యజమానులు 25 కేజీలు మాత్రమే ప్యాకింగ్ చేసి అమ్మకాలు ముమ్మరంగా జరుపుతున్నారు. తూనికల కొలతలు కుడా సక్రమంగా లేవని వినియోగదారులు గుసగుస లాడుకుంటున్నారు. అంతే కాకుండ ఐరన్ సిమెంట్ షాపులో కూడా తూనికలు సక్రమంగా లేవని కంకణాలపల్లె వెళ్లే దారిలో వున్నా ఒక షాప్‌లో నిలువు దోపిడీ జరుగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. దీనిపై తూనికల కొలతల అదికారులు వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

బిసి కాలనీలో రూ.5లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని డిజిపేట గ్రామంలో బీసీ కాలనీలోనీ ఓ ఇంటిలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది. దాదాపు రూ.5 లక్షల మేర విలువైన నగదు, నగలను దొంగలు దోపిడీ చేశారు. స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డిజిపేట బీసీ కాలనీకి చెందిన మితికెల గురునాథం ఆదివారం రాత్రి ఎప్పటిలాగే తన కుటుంబ సభ్యులతో కలిసి గహంలోని వరండాలో నిద్రపోయారు. సోమవారం ఉదయం నిద్ర లేచేసరికి తలుపు తీసి ఉండడాన్ని గుర్తించారు. బీరువా తెరచి చూడగా దొంగతనం జరిగినట్లు గా గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ పి అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి చోరీకి గురైన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి, గహ పరిసరాలలో వున్న వారి నుంచి వివరాలు సేకరించారు. వేలిముద్రలు సేకరించారు. మితికేల కాకేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. తన తండ్రి రఘురాములు, తనకు సంబంధించిన రూ 1.50 లక్షల నగదు, ఒక చేయిన్, రెండు కమ్మలు, రెండు చెంప సరాలు, ఐదు ఉంగరాలు చోరీకి గురైనట్టు బాధితుడు గురునాథం తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యార్థి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం కే బిట్రగుంట ఫ్లైఓవర్ మీద సోమవారం నాడు గుర్తు తెలియ వాహనం మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో డిగ్రీ చదువుతున్న విద్యార్థి మతి చెందడం జరిగింది. మృతుడు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం సాయి పేటకు చెందిన పాలకీర్తి వాసు(20) ఒంగోలులోని సరస్వతి డిగ్రీ కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సెలవుల కారణంగా సొంత ఊరికి వెళ్లేందుకు మోటార్ బైక్ మీద బయలుదేరి వెళ్తుండగా ఒంగోలు వైపు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం వెనుక వచ్చి మోటార్ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాలకుర్తి వాసుకు తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి హైవే పోలీస్ వాహనం వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందడానికి తెలుసుకొని. జరుగుమల్లి పోలీసులకూ సమాచారం అందజేశారు. పోలీసుల ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. పండుగ సందర్భంగా

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఇంటికి వెళ్లేందుకు బయలుదేరి వెళ్లి మార్గమధ్యంలో మతి చెందడంతో. ఇటు తల్లిదండ్రులు అటు కళాశాల స్నేహితులు తల్లడిల్లి పోయారు. జరుగుమల్లి పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం వాసు మతదేహాన్ని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

పిఆర్సీ తండాలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-పుల్లలచెరువు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సంవత్సరానికి మహిళలకు మూడు సిలిండర్లు ఉచితం తదితర ఎన్నో పథకాలను అమలు చేయనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరని ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని పిఆర్సి తండాలో భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి షూరిటి బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, శనగ నారాయణరెడ్డి, మేడికొండ లక్ష్మీనారాయణ, మాబు, కోట డేవిడ్, మేడికొండ అనిల్ కుమార్, నారు వెంకట్రామిరెడ్డి, శనగ వెంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'శ్రీసాధన' విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ కొలువులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని శ్రీసాధన డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి బిజడ్‌సి విభాగంలో 2023 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్న రంగోజి శాంతి, దేశావత్ పావనీబాయ్‌లు సాఫ్ట్‌వేర్ కొలువులు దక్కించుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ సోమవారం తెలిపారు. రాష్ట్ర ఉన్న విద్యామండలి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆరవ సెమిస్టర్‌ను బిఎస్‌సి విద్యార్థులను లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్‌కు పరిమితం చేసిన నేపథ్యంలో శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ నగరానికి చెందిన ఐక్యూ గురు ప్లేస్‌మెంట్ అకాడమి ద్వారా ఆరు నెలల పాటు సాఫ్ట్‌వేర్ శిక్షణ పొందగా వీరిలో రంగోజి శాంతి రూ. 4.4 లక్షల ప్యాకేజితో డైబోల్డ్ నెక్స్‌డార్ఫ్ సంస్థకు టెక్ సపోర్ట్ ఇంజనీర్‌గా, దేశావత్ పావనీ బాయి రూ. 3.0 లక్షల ప్యాకేజితో ఐడిఎఫ్‌సి బ్యాంక్‌లో బ్యాంక్ ఎండ్ సపోర్ట్ రోల్ ఉద్యోగానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ వివరించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్‌తో పాటు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రనాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఎంవి క్రిష్ణారెడ్డి, విఆర్‌కె ప్రసాద్, డాక్టర్‌వెన్నా క్రిష్ణారెడ్డి, జిఎల్ రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషుకుమార్, కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.ఆర్‌కె ప్రసాద్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి కె.సోనియా, రసాయనశాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, సీనియర్ అధ్యాపకులు ఎం.వి.రాఘవేంద్ర, హెచ్ శ్రీలక్ష్మి, జె.రాము అభినందించారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అప్పుల బాధతో బేల్దారి కూలి పనులు చేసే వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మార్టూరులో సోమవారం చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ విజయరావు కృష్ణమూర్తి కథనం ప్రకారం.. స్థానిక సంపత్ నగర్‌కి చెందిన వల్లెపు వెంకటస్వామి (40) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యం కోసం చేసిన అప్పులు తీర్చడానికి మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్‌లో కూలి పనులకు వెళ్ళాడు. దీపావళి పండుగ కోసం ఆదివారం మార్టూరు వచ్చిన వెంకటస్వామి చేసిన అప్పులు తీర్చలేననే మనస్తాపంతో ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. గమనించిన కుటుంబ సభ్యులు ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు సర్వజన సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించే క్రమంలో మృతి చెందాడు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి మృతుడి బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు. భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు తెలిపారు.

వెంటకస్వామి

శీతలీకరణ శవపేటిక పంపిణీ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని మేడపి గ్రామానికి శీతలీకరణ నూతన శవ పెటికను సోమవారం ఎంపిటీసీ పాటిబండ్ల కష్ణ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి డిప్యూటీ డియం అండ్‌హెచ్ఓ డాక్టర్ ఎం శ్రీనివాసరావుతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి - నగరం

ప్రజ సమస్యలు పరిష్కారం లక్ష్యంగా సీపీఎం ప్రజారక్షణభేరి బస్సు యాత్రల సందర్భంగా ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకు ప్రజలు తరలి రావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిహెచ్ మణిలాల్ కోరారు. మండలం కేంద్రంలో ప్రచార జాతా సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్ర బృందాలు పర్యటించినట్లు తెలిపారు. ఈనెల 15న విజయవాడ బహిరంగసభకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, ఇతర సిపిఎం అగ్రనేతలు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాసమస్యలను గాలికి వదిలేశాయని అన్నారు.

నగరం ప్రచార జాతాలో మాట్లాడుతున్న మణిలాల్

అధికారమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి కన్నుసన్నుల్లో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఎం నగరం మండలం కార్యదర్శి కె గోపి, నాయకులు కె రమేష్, పి మనోజ్, ముత్తా, భవననిర్మాణ వర్కర్స్ యూనియన్ నాయకుల జి మరియదాసు, ఎం చంద్రరావు పాల్గొన్నారు.

చుండూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

భట్టిప్రోలు (చుండూరు) : చుండూరు మండలం చిన్నపరిమి, చిన్నగాదులవరు గ్రామాలలో సిపిఎం నాయకులు ప్రజారక్షణ భేరీ సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి అగస్టీన్ పాల్గొన్నారు.

కొల్లూరు : సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో జరుగునున్న ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలోని దోనేపూడి, కోటిపల్లి, చిన్నపులివెర్రు, అనంతవరం, ఈపూరు, క్రాప గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి పాలకులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపాడిని కూడా వీలు లేకుండా కేసులు బనాయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బి సుబ్బారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొల్లూరులో ప్రచారం చేస్తున్న సిపిఎం నేతలు

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆయేషా

ప్రజాశక్తి - చీరాల

ఆయేషాకు అవార్డు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జన్మదినం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ అవార్డులు ప్రకటించింది. ఈసందర్భంగా విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు చీరాల గంజిపాలెం మునిసిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ ఆయేషాకు జిల్లా ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలు అవార్డు అందజేశారు.

108 సిబ్బందికి అభినందన

ప్రజాశక్తి - అద్దంకి

కాన్పు చేసిన 108 సిబ్బంది

కోటికలపూడి ఎస్సీ కాలనీకి చెందిన గోవిందమ్మకు పురిటి నొప్పులు రావడంతో 108వాహనంకు సమాచారం అందించారు. అద్దంకి నుంచి వెళ్లిన 108 వాహనంలోని ఈఎంటి ఆనంద్ గర్భిణీకి కాన్పు అయ్యే స్థితిని గమనించి ఇంటి వద్దనే కాన్పు చేశారు. కాన్పు చేసిన ఆనంద్‌ను గర్భిణీ బంధువులు అభినందించారు. అనంతరం ఇరువురుని మోదేపల్లి ప్రాథమిక వైద్యశాలలో చేర్పించారు.

స్వీట్లు పంపిణీ చేస్తున్న వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి

మిఠాయిలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో ఈ నెల 9న ప్రత్యేక వైద్య బృందం ఆయన మోకాళ్ళకు లేజర్ సర్జరీ చేశారు. ఈ సర్జరీ విజయవంతం కావడంతో వైసీపీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి ఆధ్వర్యంలో స్థానిక మేరి క్రిష్టియన్ పేటలోని హొసన్నా ప్రార్ధనా మందిరంలో సుమారు 500మందికి పైగా సంఘస్తులతో ప్రత్యేక కూడిక ఏర్పాటు చేశారు. పాస్టర్ థామస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వెంకటేష్ త్వరగా కోలుకోవాలని కోరారు. తిరిగి ప్రజలుకు మధ్యకు వచ్చి తన సేవలను కొనసాగించాలని ప్రార్థించారు. వైసిపి అభ్యర్థిగా ఉన్న కరణం వెంకటేష్ బాబును గెలిపించుకునేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం సంఘస్తులకు ఫలహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ కోలా శివకృష్ణ, షేక్ రియాజ్, బట్టు పోతురాజు, తలకాయల సుధీర్, తేళ్ళ రాంబాబు, బొల్లాపల్లి అనీల్, రత్నబాబు, చారి, దీపక్, కృపారావ్ పాల్గొన్నారు.

చింతగుంపల్లిలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

నేత్ర దాత ప్రభుదాస్

మండలంలోని చింతగుంపల్లి గ్రామంలో దేవరంపాటి ప్రభుదాస్ (65)మృతి చెందటంతో నేత్రదానం సోమవారం చేశారు. శంకర హాస్పిటల్ వైద్యులు కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య జాలమ్మ, కుమారులు వాసుబాబు, కిషోర్ బాబును సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి స్వామి, కరి కమలేశ్వరరావు, చుండి సాంబశివరావు అభినందించారు.

జనసేన ఇన్‌ఛార్జిగా ఆమంచి

ప్రజశక్తి - చీరాల

ఆమంచి స్వాములు

జనసేన చీరాల ఇన్‌ఛార్జిగా ఆమంచి స్వాములును నియమిస్తున్నట్లు జనసేన కేంద్ర కార్యాలయం నుండి సోమవారం ప్రకటన రావడం రాజకీయ చర్చకు దారితీసింది.

భూసేకరణకు నిధులివ్వాలి

ప్రజాశక్తి - పర్చూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు భూ సేకరణ కోసం రూ.113కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఛానల్ పొడిగింపుతో 56గ్రామాలకు త్రాగు, సాగు నీరు అందుతాయని తెలిపారు. స్థానిక కొల్లా వారి కళ్యాణ మండపంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఛానల్ పొడిగింపు కోసం ఎనిమిది దశాబ్దాలుగా పోరాడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వాలు మారినా తమ గోడును ఎవరూ వినిపించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పోరాటంలో తమ కంటే వెనుక ఉన్న వరికపూడిసెల ప్రాజెక్టును కూడ సిఎం జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రారంభోత్సవం చేయనున్నట్లు వివరించారు. గుంటూరు ఛానల్‌కు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. లేని యెడల పెదనందిపాడులో ఈనెల 20న నిరసన దీక్ష

రైతు సమావేశంలో రైతు నేత కొల్లా రాజమోహన్‌రావు

చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, కోటా హరిప్రసాద్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా రామన్, తోటా శివనాగేశ్వరరావు, కొమ్మినేని రత్నకుమారి, చౌడేశ్వరి, భ్రమరాంబ, సుబ్బారావు, నాయుడు సుబ్బరావు, ఆచంట వెంకటసుబ్బారావు, ఆకుల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కోట హరిబాబు, జె సుధీర్, మన్నవ హరిప్రసాద్, లావు అంకమ్మ చౌదరి, తులసి బిక్షాలు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికులతో సిఐటియు నేత వై సిద్దయ్య

కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు రాష్ట్ర నాయకులు ఏలూరి సిద్దయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతి కార్మీకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏడు రోజులు గడుస్తున్నా పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల ఉన్నత అధికారులు స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. గ్రామంలో చెత్త, చెదారం పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతున్న ప్రజల ఆరోగ్యం పట్ల ఉన్నతాధికారులు స్పందించక పోవటం ఏమిటని ప్రశ్నించారు. పంచాయితీలో రూ.కోటి అవినీతి జరిగినా పట్టించుకోకపోవడం ఏమిటని అన్నారు. వెంటనే పారిశుద్ధ కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలు, మూడు సంవత్సరాల బట్టలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు, సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకటరావు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - బాపట్ల

యువతరానికి నేడు దూరమవుతున్న గ్రామీణ క్రీడల్లో ప్రధానంగా స్పీడ్ సైకిల్ వంటి పోటీలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి తనయుడు, వైసిపి నాయకులు గాదె మధుసూదనరెడ్డి అన్నారు. దీపావళి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలో గాదె మధుసూదనరెడ్డి సహకారంతో డేగల రవిరెడ్డి నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పీడ్ సైకిల్ పోటీల్లో విజేతలకు మధుసూదనరెడ్డి ఆదివారం బహుమతి ప్రధానం చేశారు. స్పీడ్ సైకిల్ పోటీల్లో చీరాలకు చెందిన గుండిమెరక సిద్ధార్థరెడ్డి ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పిట్టలవానిపాలెంకు చెందిన కావూరి అంకమ్మ ద్వితీయ స్థానం, పొదిలి వారిపాలెంకు చెందిన మంచాల సత్తిరెడ్డి తృతీయ స్థానం, పొన్నపల్లికి చెందిన నాగరాజురెడ్డి, సాంబశివా

క్రీడాకారులకు బహుమతులు ఇస్తున్న మధుసూధనరెడ్డి

రెడ్డి 4, 5స్థానం, ఇంటూరుకు చెందిన రామకృష్ణ 6వ స్థానంలో నిలిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్యాపర్రుకు చెందిన ఏలియాకు ప్రత్యేక బహుమతి అందజేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు చీరాల గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెస్సార్ డైరెక్టర్ మోదుగుల బసవపున్నారెడ్డి, నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఎ సాంబయ్య

గంగవరంలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గంగవరం ఆరోగ్య, సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో మండలంలోని గంగవరంలో ఆదివారం బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో జరిగిన శిబిరంలో 110మందికి బిపి, షుగర్ పరీక్షలు చేసి రెండు నెలలకు సరిపడా మందులను కేవలం రు.200 అందజేశారు. డాక్టర్ ఎ సాంబయ్య వైద్య పరీక్షలు చేసి రోగులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. శిబిరానికి డాక్టర్ బోడెంపూడి ప్రకాశ్‌రావు, సీతారావమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందచేశారు. శిబిరంలో కన్వీనర్ కరి బాలచంద్రరావు, సృజన, సింధు, ఎవి సుబ్బారావు, సూరిబాబు, తంగా శ్రీనివాసరావు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వలేటి కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ముస్లిం ఐక్యవేదిక పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

ముస్లింల సామాజిక అభివృద్ధి కోసం ముస్లింలు ఐకమత్యంతో ముందుకు రావాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ కోరారు. పట్టణంలోని ఎన్‌జిఓ హోంలో ముస్లిం ఐక్యవేదిక పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఈనెల 26న అన్నం సతీష్ ప్రభాకర్ కళ్యాణ మండపంలో ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌జిఓ

ర్యాలి నిర్వహిస్తున్న ముస్లిం ఐక్యవేదిక

హోమ్ నుండి ర్యాలీగా వెళ్లి మునిసిపల్ కార్యాలయం వద్ద అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జియాఫల్ రహమాన్, సయ్యద్ ఖలీల్, అజీజ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు బాజీ, జిల్లా అధ్యక్షులు మౌలా బేగ్, కార్యదర్శి గౌస్ బాషా, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాన్, తాజు, జిలాని పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి

బహిరంగ సభను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-కొండపి

అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఉద్యమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు తెలిపారు. విజయవాడలో ఈనెల 15న నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం ప్రచార జాతా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వివిధ రకాల పంటలు పండుతున్నట్లు తెలిపారు. వాటి ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో పొగాకు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 140 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అవుతున్నట్లు తెలిపారు. అందులో 100 మిలియన్ కిలోలు ప్రకాశం జిల్లాలోనే పండుతుందన్నారు. దాని ఆధారంగా సిగిరెట్ పరిశ్రమ నెలకొల్పాలన్నారు. సుబాబుల్, జామాయిల్, సరుగుడు తోటల ఆధారంగా పేపర్ పరిశ్రమ పెట్టాలన్నారు. పండ్ల తోటల ఆధారంగా జ్యూస్ పరిశ్రమలు పెట్టాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని ప్రకృతి వనరులను వినియోగంలో తెచ్చి ప్రాజెక్టులు, పరిశ్రమలు నిర్మించడం ద్వారానే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుంద తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి కెజి. మస్తాన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. విభజన చట్టంలోని హామీలన్ని తుంగలో తొక్కినట్లు తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడ్డం వందనం, మల్లెల చిన్నపేతురు, సిహెచ్.వినోద్, కెఎఫ్.బాబు, అంగలకుర్తి మనోజ్ పాల్గొన్నారు. **సిఎస్ పురం రూరల్ :** విజయవాడలో ఈనెల 15న నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు బక్క జేసురత్నం కోరారు. ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు మండల పరిధిలోని రేగులచెలక, గణేశునిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా రక్షణ భేరి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వినోద్, ఎం.సాంసంగ్ పాల్గొన్నారు. **పామూరు :** విజయవాడలో ఈనెల 15న నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కమిటీ కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి కోరారు. బహిరంగ సభను జయప్రదం చేయాని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ అలాభక్షు, సిహెచ్. వెంకటేశ్వర్లు, కె.శంకర్ వైవి. నారాయణ కొండయ్య, వైశాల్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత షుగర్ వైద్యశిబిరం

ఒంగోలు సబర్బన్: నేడు ప్రపంచ మధుమేహవ్యాధి దినోత్సవం సందర్భంగా నగరంలోని షుగర్ వ్యాధి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఎ హాలులో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు సోమవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈశిబిరంలో నగరంలో ఉన్న షుగర్ వ్యాధి వైద్య నిపుణులైన డాక్టర్లంతా పాల్గొంటారని పేర్కొన్నారు. షుగర్ వ్యాధి గ్రస్తులకు ఉచిత వైద్య సేవలతోపాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మాత్రమే శిబిరాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఒంగోలు నగరంతోపాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో ప్రముఖ షుగర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ మలినేని శ్రీనివాసరావు, డాక్టర్ అరుణారెడ్డి, డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, డాక్టర్ ఎస్. సునీత, డాక్టర్ బి.సురేష్‌బాబు, డాక్టర్ కె.శ్రీనివాస రావు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

విజేతలకు అభినందనలు

కొండపి : కాకినాడలో నిర్వహించిన తైక్వాండో రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి పతకాలు సాధించిన విద్యార్థులను కట్టావారిపాలెం గ్రామంలో మన ఊరి విద్యావికాసం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానిమచారు. ఈ సందర్భంగా పొన్నలూరు తహశీల్దారు మామిళ్లపల్లి శ్రావణ్‌కుమార్, కొండపి ఎస్ఐ వై.నాగరాజు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ వాసు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

పుస్తకపఠనంతో విజ్ఞానం పెంపొందిచుకోవచ్చునని పొన్నలూరు తహశీల్దారు మామిళ్లపల్లి శ్రావణ్‌కుమార్, కొండపి ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని కట్టావారిపాలెంలో మన ఊరి విద్యా వికాసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచ మేధావుల జీవిత చరిత్రలు చదివి ప్రేరణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిపిఆర్ఒ మాగులూరి నాగరాజు, తంగెళ్ల జెడ్‌పి హై స్కూల్ ఉపాధ్యాయుడు బాబు ప్రసాదు, జువ్విగుంట గురుకుల పాఠశాల అధ్యాపకురాలు కట్టా భార్గవి, అద్దేపల్లి సత్యనారాయణ, మానికొండ వెంకటేశ్వర్లు, బొక్కిసం సుబ్బారావు,న్యాయవాది రావెళ్ల చెంచు రామయ్య, విద్యార్థులు, మన ఊరి విద్యా వికాసం కమిటీ సభ్యులు , కామేపల్లి జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు శాస్త్రులు పాల్గొన్నారు.

ఐఎన్ఐసిఇటి పీజీ మెడికల్ పరీక్షలో డాక్టర్ సుందర్ రెడ్డికి

ఆలిండియా 20వ ర్యాంకు



తల్లిదండ్రులతో డాక్టర్ ప్రదీప్ సుందర్‌రెడ్డి

ఒంగోలుసబర్బన్ : ఢిల్లీ ఎయిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఎన్ఐసిఇటి పీజీ మెడికల్ పరీక్షలో ఒంగోలుకు చెందిన డాక్టర్ మధుకిరణ్‌రెడ్డి కుమారుడు డాక్టర్ జి.ప్రదీప్ సుందర్‌రెడ్డి ఆలిండియాలో 20వ ర్యాంక్ సాధించారు. ప్రదీప్ సుందర్‌రెడ్డి పాండిచ్చేరిజిప్‌మర్‌లో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. ఆయన తండ్రి ఒంగోలులో కిరణ్ న్యూరో అండ్ ఆర్థో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వపి ాస్తున్నారు. తల్లి డాక్టర్ జి.భగీరథదేవి జిల్లా మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఆలిండియా స్థాయిలో నిర్వహించిన పరీక్షలో 20వ ర్యాంక్ సాధించటం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ ప్రదీప్ సుందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ సుందర్‌రెడ్డి కిరణ్ న్యూరో అండ్ ఆర్థో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

రైల్వే లైన్‌కు నిధులు కేటాయించాలి : సిపిఎం

రైల్వే లైన్ పనులు పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-దర్శి

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు నిధులు కేటాయించాలని సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు కోరారు. మండలపరిధిలోని రాజంపల్లి వద్ద రైల్వే లైన్ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ 2016లో రైల్వే లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇప్పటికీ రైల్వేలైన్ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. అంచనా వ్యయం రూ.600 కోట్లు పెరిగినట్లు తెలిపారు. ఆమేరకు నిధులు కేటాయించాలన్నారు. అనంతరం రాజంపల్లిలో ప్రచార భేరి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సందు వెంకటేశ్వరరావు, రంగారావు, జాన్, నాగేశ్వరరావు, రాహుల్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేడుకల్లో నేతలు

ఒంగోలులోని తన నివాసంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు, మన్యం సునీత, ఫణికుమార్ దంపతులు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. హైదరాబాదులోని తమ నివాస గృహంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నందిని దంపతులు దీపావళి వేడకలు నిర్వహించారు. అభయకళారాధన అధ్యక్షులు మద్దాళి మాధవరావు తన కుమారుడు పవన్‌కుమార్ జ్ఞాపకార్ధం ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులకు మతాబులు పంపిణీ చేశారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంటు శ్రీనివాసుల రెడ్డి తన సతీమణితో కలిసి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-ఒంగోలు, చీమకుర్తి

దీపావళి వేడుకల్లో మాజీ మంత్రి శిద్దారాఘవరావు కుటుంబం

దీపావళి వేడుకల్లో బూచేపల్లి కుటుంబసభ్యులు

దీపావళి వేడుకల్లో మాగుంట కుటుంబసభ్యులు

దీపావళి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దామచర్ల కుటుంబ సభ్యులు

వెంకటేశ్వర్లుకు నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

గొల్లపూడికి ఘన నివాళి

చీమకుర్తి : ఒంగోలు డెయిరీ మాజీ ఉద్యోగి గొల్లపూడి వెంకటేశ్వర్లు(63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సిఐటియు ఒంగోలు నగర మాజీ అధ్యక్షుడు ,డెయిరీ యూనియన్ మాజీ నాయకులు జి.నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఒమగోలు డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ (టిఎన్‌టియుసి) మాజీ అధ్యక్షుడు కొడాలి రామ్మోహనరావు ,సిఐటియు ఒంగోలు నగర అధ్యక్షుడు, డెయిరీ మాజీ ఉద్యోగి సిహెచ్. రాంబాబు, మాజీ ఉద్యోగులు డి,వెంకటేశ్వర్లు, పిడికిటి నరసింహారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, మందపాటి శ్రీనివాసరావు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'ప్రజా రక్షణ భేరిని' జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా రక్షణ భేరికు సంబంధించిన ప్రచార కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని పెద్దనాగులవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రజల మధ్య చీలికలతో కులం మత అని విద్వేషాలను లేవనెత్తుతూ పబ్బం గడుపుతున్నారు తప్ప దేశ ప్రజలకు పెద్దగా చేసిందేమీ లేదన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన విజయవాడలో జరుగుతున్న ప్రజారక్షణ బేరి కార్యక్రమంకు ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, గ్రామ కార్యదర్శి రేపాని తిరుపతయ్య, నాయకులు ఓరుసు అడివయ్యా, దేవేండ్ల వెంకటస్వామి, తురక వెంకటేశ్వర్లు, కట్ట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **పెద్దారవీడు :** సిపిఎం తలపెట్టిన 'ప్రజా రక్షణ భేరి' బహిరంగ సభ ఈ నెల 15న విజయవాడలో జరగనుంని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ పెద్దారవీడు మండలం స్థానికరం గ్రామంలో గోడపత్రికను

పెద్దారవీడులో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డికెఎం రఫి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని, దాని మద్దతుదారులను ఓడించాలని కోరారు. లౌకిక వాదాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, అసమానతలు లేని అభివద్ధి కోసం ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన హామీల అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ మానుకోవాలని, పట్టణ ఉపాధి గ్యారెంటీ చట్టాన్ని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏనుగుల రవికుమార్, సానికవరం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గోపిదేశి మల్లయ్య, నాయకులు దొడ్డా సుబ్బారెడ్డి, గుంటక భాస్కర్‌రెడ్డి, పొందుగుల శ్రీనివాసరెడ్డి, గుంటక సూర్యప్రకాష్‌రెడ్డి, బొచ్చు వెంకటరెడ్డి, కిన్నెర ప్రభాకర్, చిట్టే వెంకిరెడ్డి, పొందుగుల వెంకటనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **త్రిపురాంతకం :** మండలంలోని రాజుపాలెం, సోమేపల్లి, త్రిపురాంతకం, ఎండూరివారి పాలెం, మేడపి పలు గ్రామాల్లో సిపిఎం ప్రజారక్షణ భేరి చలో విజయవాడ నవంబర్ 15కు తరలిరావాలని ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి రఘురామ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ బీజేపీ పాలనలో మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారయిందని, ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తూ దేశంలో అల్లకల్లోలం సృష్టిస్తుందన్నారు. లౌకిక వాద ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా రక్షణ భేరీకి విజయవాడ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జి రాజారామయ్య, మండల నాయకులు లాభాను, కరిమునిషా, చెన్నకేశవులు, సుబ్బారావు, కాసిం తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేడుకలు చేసుకుంటున్న మంత్రి కుటుంబం

మంత్రి సురేష్ ఇంట దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో గల ఆయన నివాసంలో దీపావళి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఆయన భార్య ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ విజయలక్ష్మి, కుమార్తె శ్రేష్టి, కుమారుడు, జార్జి విద్యా సంస్థల సెక్రటరీ ఆదిమూలపు విశాల్ కాకర పూలు కాల్చి సంబరాలు చేశారు. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యర్రగొండపాలెంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా బణాసంచా మందుల ధరలు అధికంగా ఉండడంతో విక్రయాలు మందకోడిగా సాగినట్లు వ్యాపారస్తులు తెలిపారు. సుగాలి గిరిజన తాండాల్లో పశువులకు పూజలు చేశారు. పెద్ద పెద్ద మానులతో ఊయలలు వేసి ఊగారు.

విజయసాయిరెడ్డితో చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

విజయసాయిరెడ్డిని కలిసిన చేరెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని నియోజకవర్గ వైసీపీ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డితో నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై ఆయన చర్చించారు. అనంతరం నియోజకవర్గ వైసీపీ నాయకులతో కలిసి విజయసాయిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు ఉన్నారు.

వైవీ, బాలినేనిలను కలిసిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో గల వారి స్వగృహాల్లో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలను ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, తన కుమారుడు, జార్జి విద్యా సంస్థల సెక్రటరీ ఆదిమూలపు విశాల్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు,. శాలువలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

అనారోగ్యంతో బాధపడుతున్న కొనకనమిట్ల మండలంల తువ్వపాడు గ్రామానికి చెందిన కందుల రామక్రిష్ణారెడ్డికి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కును వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మున్నంగి శివారెడ్డి, సానికొమ్ము రామిరెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ

పెద్దదోర్నాల : మండలంలోనిపెద్ద చామ గూడెంలో నివసిస్తున్న ఏడు చెంచు గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఫర్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 రోజులు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషను వ్యవస్థాపకులు మందా విక్టర్ బాబు, సభ్యులు సుదర్శన్, బద్రి, జీన తదితరులు పాల్గొన్నారు.

'వరికపూడిసెల ప్రాజెక్టు' ఒక వరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండల ప్రజలకు వరికపూడిసెల ప్రాజెక్ట్ ఒక వరం అని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఈనెల 15వ తేదిన మాచర్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నారని మంత్రి సురేష్ సోమవారం తెలిపారు. పల్నాడు జిల్లాలో వరికపూడిసెల ద్వారా రెండు ఫేజ్ లలో మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల, బొల్లాపల్లి మండలాలకు సాగునీరు అందే విధంగా రూపకల్పన చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ ద్వారా వచ్చే నీరు పుల్లలచెరువు మండలంలోని కొన్ని గ్రామాలకు కూడా అందించవచ్చని గ్రామస్తుల సూచన మేరకు మంత్రి సురేష్ ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లటంతో శతకోడు, ముటుకుల, మర్రివేముల గ్రామాలను కూడా చేర్చటం జరిగింది. దీనిద్వారా మర్రివేముల, ముటుకుల, శతకోడులో మొత్తం 9,743 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా అధికారులు రూపకల్పన చేశారు. ఇక్కడ ప్రతి ఏటా తాగునీటికి ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి సురేష్ సంబంధిత అధికారులకు గతంలో వివరించారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈ మూడు గ్రామాల్లో ఉన్న చెరువులను కూడా ఈ ప్రాజెక్ట్ నీటితో నింపటం ద్వారా దాదాపు 14 గ్రామాలకు తాగునీరు కూడా అందేలా ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. త్వరిత గతిన అంచనా వ్యయం తెలియజేస్తే ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని మంత్రి సూచించారు. ఫస్ట్ ఫేజ్ కింద కేవలం 24,900 ఎకరాలు మాత్రమే సాగునీరు అందనుండగా, సెకండ్ ఫేజ్ కింద 1లక్ష 5 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. పుల్లలచెరువు మండలానికి తీగలేరు కాలువ ద్వారా పుల్లలచెరువులోని చిన్న కండలేరు వరకు వెలిగొండ నీరు రావటం, తద్వారా 11 వేలకు పైగా ఎకరాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ఇప్పుడు వరికపూడిసెల ద్వారా 10 వేలకు పైగా ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందనుందని మంత్రి సురేష్ వివరించారు. ఈ రెండు పనులు పూర్తి చేసేందుకు వైసీపీ ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని పుల్లలచెరువు ప్రజలకు వరప్రసాదిని లాంటి ఈ పనులు పూర్తయితే మండలంలోని గ్రామాలు సస్యాశ్యామలంగా మారనున్నాయి.

ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక శ్రీ గౌతమి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ గౌతమి విద్యా సంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకు ఎక్కువ సమయం కేటాయించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం వలన మరింత అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. విద్యార్థులందరికీ ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా యర్రగొండపాలెం ఎస్సై జి కోటయ్య మాట్లాడారు. సెకెండ్, నాలుగోవ సెమిస్టర్‌లలో మంచి మార్కులు సాదించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమి డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ రవిబాబు, త్రిపురారెడ్డి, అడ్వైజర్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గిరిబాబు, అధ్యాపక అధ్యాకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రంలో ఈ నెల శనివారం నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ (అండర్-15) ఉల్లాసంగా సాగింది. మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. క్రీడలతో ఆరోగ్యం ముడిపడి ఉందన్నారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు అవసరమేనన్నారు. క్రీడల ప్రోత్సాహానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ అధ్యక్షుడు భీమవరపు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో డివిజన్ స్థాయిలో 24 టీముల్లో బాలికలు, 118 టీముల్లో బాలురు పాల్గొని తలపడ్డారు. బాలుర విభాగంలో మొదటి స్థానంలో నారాయణ స్కూల్ నుంచి షకీల్, జడ్పి బాలుర ఉన్నత పాఠశాల నుంచి నరసింహ నాయక్‌ల టీమ్ విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో శ్రీసాయి బాలాజీ హైస్కూల్ నుంచి అభి, యర్రగొండపాలెం నుంచి హర్ష పాల్గొన్న టీమ్ నిలిచింది.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మూడవ స్థానంలో విజేతలుగా ఫిరోజ్, ఫణి (ఎం.పి.ఎల్ స్కూల్, ఎస్సీ, బీసీ కాలనీ) నిలిచారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 24వ వార్డు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ కార్యదర్శి షేక్ అమీర్‌బాష, ఉపాధ్యక్షులు టి.సత్యం, సహాయ కార్యదర్శి గుంటక సుబ్బారెడ్డి, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, సభ్యులు కాశయ్య, నాగేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, షేక్ చాంద్‌బాష, పి అమర్నాథ్, బి అర్జున్‌రెడ్డి, మార్కాపురం ఎంఇఒ-1 బి.రాందాస్‌నాయక్, ఎంఇఒ-2 టి.శ్రీనివాసులు, జిఎంఆర్ విద్యా సంస్థల అధినేత జి మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

ఆహ్వాన పత్రిక విడుదల

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని శ్రీ పాతాళా నాగేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను పర్యవేక్షించి ఆలయ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దేవస్థానం యొక్క కార్తీక మాస వైభవ మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శివాపురం ఆంజనేయులు, యర్రం వెంకట రామిరెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పరుచూరి నాగేశ్వరరావు, కోటా శ్రీనివాసులు, కోటా సత్యనారాయణ, వైసీపీ నాయకులు, దేవస్థాన సభ్యులు పాల్గొన్నారు.

బాపట్లకు ఆదివారం బస్సు నడపరా?

ప్రజాశక్తి - పంగులూరు

అద్దంకి నుండి పంగులూరు, ఇంకొల్లు, పర్చూరు మీదగా జిల్లా కేంద్రమైన బాపట్లకు కొత్త జిల్లాల ఏర్పాటు నుండి ప్రతి రోజూ ఆర్టీసీ బస్సు నడుపుతున్నారు. అయితే ఆదివారం రోజు మాత్రం ఆ ఆర్టిసి బస్ నడపకపోవటం పలువిమర్శలకు తావిస్తుంది. ఆర్టిసి అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు విస్మరిస్తో న్నారని పలువురు విమర్శిస్తున్నారు. బాపట్ల జిల్లా కేంద్రం గా ఏర్పడ్డ తర్వాత అద్దంకి ఆర్టిసి డిపో నుండి బాపట్లకు ఒక బస్ నడుపుతున్నారు. ఈ సర్వీస్ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంది. ఉదయం 7గంటలకు అద్దంకిలో బయలుదేరుతుంది. రేణింగవరం, ముప్పవరం, పంగులూరు, ఇంకొల్లు, పర్చూరు, చెరుకూరు మీదుగా బాపట్ల వెళుతుంది. ఈ ప్రాంతంలో బాపట్లకు నడిచే ఏకైక బస్ సర్వీస్ కావడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందని చెబుతున్నారు. మళ్లీ మధ్యాహ్నం ఒంటిగంటకు ఇదే రూట్లో అద్దంకి డిపోకు రావటం మళ్లీ సాయంత్రం బాపట్ల వెళ్లి రాత్రికి బస్సు అద్దంకి తిరిగి వస్తుంది. సాయంత్రం పూట

అద్దంకి - బాపట్ల నడుస్తున్న అద్దంకి డిపో ఆర్టీసీ బస్సు

కూడా ఈ సర్వీస్ నడపటం వలన ఉద్యోగాల పేరుతో వివిధ పనుల పేరుతో జిల్లా కేంద్రానికి వెళ్లిన ప్రయాణికులకు సాయంత్రం ఇంటికి చేరే అవకాశం కలుగుతుంది. అంతే కాకుండా సాధారణ ప్రజానీకం కూడా ఈ రూట్లోనే పలు గ్రామాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉందని చెబుతున్నారు. అయితే ఈ సర్వీసును ఆర్టీసీ అధికారులు ఆదివారం నాడు నడపక పోవడం పట్ల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ముప్పవరంలో రెండు హాస్టల్స్, ఇంకొల్లులో మూడు హాస్టల్స్, పర్చూరులో గురుకుల కళాశాల, వివిధ హాస్టల్స్ ఉన్నాయి. ఈ హాస్టల్లో చదువుకునే పిల్లలను తల్లిదండ్రులు ఆదివారమే కలవాల్సి ఉంటుంది. అందువలన ఈ బస్సు లేకపోవడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పైగా వ్యవసాయ పనులకు వెళ్లే వారికికూడా కొంతమంది ఈ బస్సు అనుకూలంగా ఉందని అంటున్నారు. ఆదివారం వెళ్ళటానికి బస్సు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. బస్సు లేకపోవటానికి అవకాశంగా తీసుకుని చార్జీలు విపరీతంగా వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. అద్దంకి - బాపట్ల బస్సుకు కలెక్షన్ బాగానే ఉంటుందని, ప్రయాణికులు కూడా బాగా ఎక్కుతున్నారని చెబుతున్నారు. అయినా కూడా ఆర్టీసీ అధికారులు ఎందుకు ఆదివారం రోజు ఈ సర్వీసును రద్దు చేస్తున్నారో తెలియటం లేదని ఈ ప్రాంత ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అద్దంకి - బాపట్ల సర్వీసును ఆదివారం కూడా నడపాలని, ఈ రూట్లో మరో సర్వీసులు కూడా పెంచాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 14నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఆటల పోటీలు జరుగుతాయని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20న వారోత్సవాల ముగింపు సభలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.

కర్లపాలెం : గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి నిర్వహిస్తున్నట్లు స్థానిక శాఖా గ్రంథాలయ అధికారిణి టివి రవణమ్మ తెలిపారు.

భట్టిప్రోలు : ఈనెల14న గ్రంథాలయ వారోత్సవాలు జరుగు తున్నాయని భట్టిప్రోలు, మాటూరు శాఖ గ్రంథాలయ అధికారి కలపాలా సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి గ్రామంలో బాబు షఉరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ నినాదంతో టిడిపి నాయకులు కరపత్రాలను సోమవారం పంపిణీ చేశారు. మరో మారు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఐలవరంలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడ్ల జయశీలరావు, కంభం సుధీర్, బాబురావు, అజయ్, శ్రీనివాసరావు, రాజేష్, ఐలవరం నాయకులు వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాదరావు, మాచర్ల నాగరాజు, పంచమర్తి శంకర్రావు, కూరపాటి రఘురామయ్య, జొన్నల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కషాయంతో సుడిదోమ నివారణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో సోమవారం ఐసిఆర్పిల ఆధ్వర్యంలో సుడిదోమ నివారణకు కషాయం తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంసిఎ గుర్రం పాండురంగారావు మాట్లాడుతూ 10కేజీల రబ్బరు తూటికాడ ఆకును, 20 లీటర్ల పశువుల మూత్రం కలిపి ఉడకబెట్టి చల్లారిన తరువాత దానిలో 1/2కేజీ కుంకుడు రసం కలిపి వరి పైరుపై పిచికారి చేస్తే సుడిదోమ పూర్తిగా నివారణ జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

తరగతులకు హాజరు కావాలి

ప్రజాశక్తి - చీరాల

ఓపెన్ స్కూల్ పిసిపి తరగతుల విద్యార్థులందరూ తప్పనిసరిగా క్లాసులకు హాజరు కావాలని ఓపెన్ స్కూల్ రాష్ట్ర సమన్వయ కర్తలు ఎం శ్రీనివాసరావు, ఎం నరసింహారావులు కోరారు. ఓపెన్ స్కూల్ పిసిపి తరగతుల నిర్వహణలో భాగంగా స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ ఏఐ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. డిఇఒ పివిజే రామారావు, జిల్లా సమన్వయకర్త బి శ్రీనివాసులరెడ్డి సూచించిన ప్రకారం విద్యార్థులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సిబ్బంది సైకం శ్రీనివాసరావు, ఏఐ కో ఆర్డినేటర్ జి ఎజ్రా పాల్గొన్నారు.

కస్తూరిబా హాస్టల్లో దీపావళి వేడుకలు

టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్య ఇంట్లో దీపావళి సందడి

ప్రజాశక్తి - చీరాల

దీపావళి పండుగ సందర్భంగా రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పాత బైపాస్ రోడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వసతి గృహంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రదినిధులు మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని హాస్టల్‌లోని 225మంది బాలికలకు రూ.25వేల విలువైన దీపావళి టపాసులు, స్వీట్, హాట్, పెన్నులు అందచేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, పివి తులసీ రామ్, వలివేటి మురళీకృష్ణ, బి హేమంత్ కుమార్, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ ఐ బాబూరావు, డివి సురేష్, గుర్రం రాఘవరావు, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ పార్వతి, శ్రీలత, సుభాషిణి, లక్ష్మి, నళిని, రోటరీ ఇన్నర్ వీల్ సభ్యులు,హెడ్ మాస్టర్, ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

చీరాల : దీపావళి పండుగ సందర్భంగా ఆర్‌కె ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్, టిడిపి చీరాల ఇంచార్జి ఎంఎం కొండయ్య ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తన నివాసంలో కుమారుడు అమర్‌నాథ్, కుటుంబ సభ్యులతో కలసి దీపావళి వేడుకను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా ప్రజలందరూ సుఖశాంతులతో జీవనం సాగించాలని కోరారు. ఈ దీపావళి నియోజకవర్గ ప్రజలందరికీ వెలుగులు నింపాలని కోరారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని బలపరచండి

ప్రజాశక్తి - పంగులూరు

నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం నడుస్తుందని, ఈ ప్రభుత్వాన్ని పేదలంతా బలపరచాలని వైసీపీ ఇన్చార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య కోరారు. మండలంలోని కస్యాపురం దళిత కాలనీలో సోమవారం గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి నాలుగు న్నర ఏళ్ల కాలంలో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది, ఎవరెవరికి ప్రభుత్వం అండగా నిలచిందో వివరించారు. ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ పేదలను మర్చిపోకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పేదలంతా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. మరోసారి అధికారం ఇస్తే, మరిన్ని సంక్షేమ పథకాలతో పేదరికాన్ని నిర్మూలించే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని అంబేద్కర్

గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో కృష్ణచైతన్య

విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేదల కష్టాలను ఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ దూళిపాళ్ల వెంకటరావు, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, ఎంపీడీఒ రామాంజనేయులు, ఎస్ఐ తిరుపతిరావు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకట సుబ్బారావు, ఎంపిటీసీ హెూమ కాశిరెడ్డి, పార్టీ నాయకులు బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, రేణింగవరం పంచాయతీ సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన గజ ఈతగాళ్లు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

సూర్యలంక బీచ్‌లో మునుగుతూ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సిబరౌత్ అన్ యువకుడిని సూర్యలంక అవుట్ పోస్టులో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు సోమవారం కాపాడారు. ఒరిస్సా రాష్ట్రం బరంపూర్‌లో నివాసముండే సిబరౌత్, భాస్కర్ రౌత్ జీవనోపాధి నిమిత్తం గుంటూరు పట్టణంలో ఒక మిల్లులో పనిచేస్తూ కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. దీపావళి పండుగకు మిల్లులో పనిచేసే కొందరు కుటుంబ సభ్యులతో కలిసి సూర్యలంక బీచ్‌కు విహారానికి వచ్చారు. అందరూ సముద్రంలో మునుగుతూ ఉండగా సిబరౌత్ సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతూ ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి

యువకుడిని కాపాడిన గజీతగాళ్లు, మెరైన్ పోలీసులు

సముద్రంలోకి కొట్టుకుపోతుండడంతో ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ల వెంటనే తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి యువకుడి ప్రాణాలు కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చారు. మెరైన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు యువకుడికి కౌన్సిలింగ్ చేశారు. యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంని, గజ ఈతగాళ్లను కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి అందజేత

సాఫ్ట్ బాల్‌లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 11నుండి 13 వరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్-19 బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గుంటూరు జిల్లా టీం ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా క్రీడా విభాగం స్కూల్స్ గేమ్స్ కార్యదర్శి జి కోటేశ్వరి తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించిన సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల బాలికల విభాగంలో కృష్ణాజిల్లా ద్వితీయ, వైఎస్సార్ కడప జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయని తెలిపారు. బాలుర విభాగంలో గుంటూరు ప్రథమ స్థానం, శ్రీకాకుళం ద్వితీయ, కృష్ణా తృతీయ స్థానాల్లో నిలిచాయని అన్నారు. విజేతలకు బంగారు, వెండి, సిల్వర్ పతకాలను ప్రధానం చేశారు. కార్యక్రమానికి డిసిఓ కె పద్మజ హాజరయ్యారు. బాలురకు వసతి కల్పించిన ఎలిజిబెత్ స్కూలు యాజమాన్యానికి క్రీడా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా క్రీడల పరిశీలకులు పి నరసింహారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు భద్రారెడ్డి, సతీష్ క్రీడలను పర్యవేక్షించారు.

స్నేహితునికి ఆర్థిక సహాయం చేస్తున్న మిత్రులు

స్నేహితుడికి ఆపన్న హస్తం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి తోటి మిత్రులు ఆపన్న హస్తం అందించారు. స్థానిక మద్ది సత్యనారాయణ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 1992-93లో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమ బ్యాచ్‌లో ఒకరైన రాజుపాలెం గ్రామానికి చెందిన సూరెపల్లి శ్రీనివాసరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు శ్రీనివాసరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.53వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ శ్రమ్ కార్డుతో ప్రయోజనాలు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

లేబర్ ఆఫీసర్ సాయిజ్యోతి

వలస కార్మికుల కోసం ప్రభుత్వం ఈ శ్రమ్ పతకం ప్రవేశపెట్టింది. ఎక్కడ నివాసం ఉంటున్నా ప్రభుత్వ పథకాలు అందే విధంగా ఈ శ్రమ్ పథకం అమలులోకి తెచ్చారని కార్మిక శాఖ అధికారిణి సాయిజ్యోతి తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబరుతో సచివాలయాల్లో, కార్మిక శాఖ కార్యాలయాల్లో ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.2లక్షలు, పూర్తి అంగవైకల్యమైతే రూ.2లక్షలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.లక్ష ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. 16నుండి 59సంవత్సరాల మధ్య వయసుగల అసంఘటిత రంగ కార్మికులు ఈశ్రమ్ కార్డు పొందవచ్చని తెలిపారు. 2021 ఆగష్టు 24నుంచి 2022 మార్చి 31వరకు ప్రమాదవశాత్తు మృతి చెందిన, అంగవైకల్యం పాక్షికంగా సంబంధించిన శ్రామికులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు కలెక్టరేట్ కార్యాలయంలోని డిఆర్డిఏ పిడి కార్యాలయం నందు నమోదు చేసుకోవాలని అన్నారు.

దళిత మహిళననే నాపై ఆరోపణలు

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ఆవేదన

మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

దళిత మహిళగా ఉండి, రాజకీయాల్లో రాణిస్తున్నాననే కొంత మంది వ్యక్తులు తనపైన తప్పుడు భూ ఆక్రమణ ఆరోపణలు చేస్తున్నారని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండువవారిపాలెం సమీపంలో కొంత భూమిని నకిలీ పత్రాలతో ఆక్రమించడానికి తాను, తన భర్త ప్రయత్నిస్తున్నట్లు కొన్ని పత్రికల్లో (ప్రజాశక్తి కాదు) రాసిన కథనాలను ఆమె ఖండించారు. మండువవారిపాలెం సమీపంలోని ఒక సర్వే నెంబర్‌లో శ్రీనివాస్ అనే వ్యక్తి ఏడు ఏకరాలకు తనకు పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చాడని, తన భూమిని వివాదం నుంచి విడిపించి తనకు అప్పగించాలని మాత్రమే కోరాడని, ఈ విషయంపై న్యాయం చేయాలని తాను తహశీల్దార్‌కు, కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. తాను భూ ఆక్రమణలకు, కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఎవరూ ఎక్కడా తన మీద, తన భర్త మీద ఫిర్యాదు చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో ఉన్న మూడు ఎస్సీ నియోజకవర్గాలలో ఏదో ఒక ఎస్సీ నియోజకవర్గం నుంచి మహిళా కోటాలో తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని తాను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కోరానని చెప్పారు. ప్రస్తుతం ఒంగోలు నగర మేయర్‌గా ఉన్నానని తెలిపారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేని వారు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మొదటగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మీద, డిప్యూటి మేయర్‌ల మీద, పలువురు కార్పొరేటర్ల మీద భూ ఆక్రమణల ఆరోపణలు చేశారని, ఇప్పుడు తనను టార్గెట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన మీద అసత్య ఆరోపణలు చేసిన పత్రికల మీద పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో మేయర్‌కు మద్దతుగా కార్పొరేటర్లు ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్య, తాడి కృష్ణలత, చింతపల్లి గోపి, వైసిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆప్కాస్ నుంచి తొలగించిన

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు డిమాండ్

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ నుంచి ఆప్కాస్‌లో తొలగించిన పారిశుధ్య కార్మికులందరినీ తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక ఐదో పారిశుధ్య డివిజన్‌లో నిర్వహించిన మున్సిపల్ కార్మికుల గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరుమాసాలుగా జాతాలు, నిరసనలు, వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్కాస్‌లో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వారికి నిలిచిపోయిన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు. స్థానిక సమస్యల పరిష్కరించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా విఫలమయ్యారని విమర్శించారు. కరోనా పేర విధులు నిర్వహించే కార్మికులకు గత ఆరు మాసాలుగా వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే వారికి ఇవ్వాల్సిన పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ రికార్డులు సరి చేయాలని అనేక మాసాలుగా అడుగుతున్నా అధికారులు వాయిదా వేస్తున్నారనే తప్ప పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె.సామ్రాజ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, నగర కార్యదర్శి టి.మహేష్, శ్రామిక మహిళా జిల్లా నాయకులు పి కల్పన, యూనియన్ నగర కార్యదర్శి యు రత్నకుమారి, కొర్నెపాటి మోహన్‌రావు, ఆర్ రాములు, ఏసమ్మ, హిమంజలి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆ పార్టీ బాలాజీనగర్ ఏరియా ప్రాంతంలో ఉన్న పది, పదిహేను, పదహారో డివిజన్ కార్యకర్తల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు బృందాలు బస్సు యాత్ర ద్వారా పర్యటించడం జరిగిందన్నారు. ఈ బస్సు యాత్రలు ఈ నెల 15న విజయవాడలో ముగుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అత్తింటి శ్రీనివాసులు, బి పేతురు, ఏ వంశీ, జి నరసింహారావు పాల్గొన్నారు.

బాసుదేవ్ మృతికి నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు

ఎల్ఐసి ఏవోఐ నిర్మాణ కర్త, సిపిఎం జాతీయ నాయకుడు బాసుదేవ్ మృతి దేశానికి, కార్మిక లోకానికి తీరని లోటని ఎల్ఐసి ఏవోఐ రాష్ట్ర నాయకులు బాలచంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా 11 సార్లు ఎంపీగా పనిచేసి కార్మిక హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ఎల్ఐసి ఏజెంట్ల హక్కుల కోసమై నిత్యం పరితపించేవారని, ఏజెంట్లకు ఒక ప్లాట్‌ఫారం కావాలని వారి హక్కుల కోసం ఎంతగానో పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ రోజు ఎల్ఐసి ఏజెంట్లు హక్కులు సాధించుకోవడం జరుగుతుందంటే అది బాసుదేవ్ వేసిన మార్గమేనన్నారు. మన హక్కుల కోసం, పేదరిక విముక్తి కోసం మనం చేసే పోరాటాలే వారికి అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపిపి సుబ్బారావు

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కారంచేడు

56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 14 నుంచి వారోత్సవాల సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల20 వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథ పాలకుడు ఎం నాగయ్య తెలిపారు.

అవగాహనతో మధుమేహం నియంత్రణ

- 35 ఏళ్లు దాటితే షుగర్ పరీక్ష తప్పనిసరి..
- డయాబెటిక్ పేషెంట్స్‌లో నొప్పి లేని హార్ట్‌ఎటాక్ వచ్చే ప్రమాదం
- మంచి జీవనశైలితో దీర్ఘకాలిక సమస్యల నుంచి రక్షణ
- నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకుంటాం.. సాధారణ ప్రజలలో మధుమేహం గురించి, దాని వల్ల కలిగే దీర్ఘకాలిక సమస్యల గురించి అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ లక్ష్యం. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ సంస్థ ఒక కొత్త థీమ్‌ను విడుదల చేస్తుంది. అలాగే ఈ సంవత్సరం థీమ్ 'క్నో యువర్ రిస్క్..క్నో యువర్ రెస్పాన్స్'

మధుమేహం(షుగర్ వ్యాధి) ఒక హార్మోన్ సమస్య.

ఇన్సులిన్ అనే హార్మోన్ క్లోమ గ్రంథం నుండి ఉత్పత్తి చేయబడుతుంది. ఈ ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి అవ్వనప్పుడు లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగ్గా పని చేయనప్పుడు రక్తంలో ఉండే గ్లూకోస్ మన శరీరకణాల్లోకి ప్రవేశించలేదు. దాని ఫలితంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉండవలసిన దానికన్నా ఎక్కువగా ఉంటాయి. దీనిని మధుమేహం అని అంటారు.

భారతదేశంలో సుమారు 10 కోట్ల మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు, అలాగే మరొక 13 కోట్ల మంది ప్రీ-డయాబెటిస్‌తో ఇబ్బంది పడుతున్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో వీరిలో 50 శాతం మంది డయాబెటిస్ బారిన పడే అవకాశం ఉంది. మనదేశంలో ఉన్న మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి మధుమేహం నియంత్రణలో ఉండదు. దీని ఫలితంగా వీరు దీర్ఘకాలిక సమస్యలు అయినటువంటి హార్ట్ ఎటాక్, కిడ్నీ సమస్యలు, కంటి సమస్యలు, నరాల సమస్యలు, వంటి సమస్యలు బారిన పడే అవకాశం చాలా ఎక్కువ ఉంది. 35 సంవత్సరాలు వయసు పైబడిన వారు కచ్చితంగా సంవత్సరానికి ఒకసారి షుగర్ పరీక్ష చేయించుకుంటే మంచిది.

మధుమేహం ముఖ్యంగా 3 రకాలు :

- టైప్-1 డయాబెటిస్
- టైప్ - 2 డయాబెటిస్
- గర్భధారణ మధుమేహం

టైప్-1 డయాబెటిస్:

ఈ డయాబెటిస్ ఉన్నవారికి శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వదు. వీరిలో రోగనిరోధక వ్యవస్థ ఇన్సులిన్ తయారుచేసే ప్యాంక్రియాస్‌లోని కణాలపై దాడి చేసి నాశనం చేస్తుంది. టైప్-1 డయాబెటిస్ సాధారణంగా పిల్లలు మరియు యువకులలో ఎక్కువగా చూస్తాం. అయినప్పటికీ ఇది ఏ వయస్సులోనైనా కనిపిస్తుంది. టైప్-1 మధుమేహం ఉన్నవారిలో ఇన్సులిన్ ఉత్పత్తి ఉం డదు కాబట్టి ప్రతిరోజూ చక్కెర స్థాయిని బట్టి ఇన్సులిన్ తీసుకోవాల్సి ఉంటుంది. వారిలో మాత్రలు పనిచేయవు కాబట్టి మాత్రలు వాడటం వారి ఆరోగ్యానికి మంచిది కాదు.

టైప్ - 2 డయాబెటిస్:

ఈ డయాబెటిస్‌లో మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి అవుతుంది గానీ అది మన శరీర అవసరాలకు సరిపడదు కాబట్టి దీనికి చికిత్సగా ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడం కోసం అలాగే ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే మాత్రలను లేదా ఇన్సులిన్ వాడాల్సి ఉంటుంది. సాధారణంగా టైప్-2 డయాబెటిస్‌ను మధుమేహం కుటుంబచరిత్రను కలిగి ఉన్నవారిలో, అధిక బరువు ఉన్నవారిలో, శారీరక శ్రమ లేని వారిలో ఎక్కువగా గమనించవచ్చు.

గర్భధారణ మధుమేహం:

గర్భధారణ సమయంలో కొంతమంది స్త్రీలలో గర్భధారణ మధుమేహం వస్తుంది. ఇది గర్భధారణ సమయంలో సుమారు 15 శాతం మహిళలను ప్రభావితం చేస్తుంది. చాలా సందర్భాలలో ఈ రకమైన మధుమేహం బిడ్డ పుట్టిన తర్వాత పోతుంది. అయితే గర్భధారణ మధుమేహం ఉన్నట్లయితే వీరు జీవితంలో తర్వాత టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ మధుమేహం ఉన్నవారు ఇన్సులిన్‌ను వాడటం ఉత్తమం. వీరిలో మాత్రలు వాడటం మంచిది కాదు ఇవి శిశువుపై ప్రభావం చూపుతాయి. కొంతమందిలో మెట్ఫార్మిన్ వంటి బేసిక్ మాత్రలు వాడవచ్చు.

దురదృష్టవశాత్తూ, భారతీయ జనాభాలో 70 శాతం కంటే ఎక్కువ మందిలో మధుమేహం నియంత్రణలో లేదు కాబట్టి వారు గుండెపోటులు, మూత్రపిండాల వ్యాధి, నరాలవ్యాధి, అంధత్వం, కాలేయ వ్యాధి మరియు పాదాల పూతల వంటి దీర్ఘకాలిక డయాబెటిక్ సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

కొంతమంది యుక్త వయస్కులలో కొత్తగా వచ్చిన మధుమేహాన్ని మందులు, ఆహారం, శారీరక శ్రమ మరియు మానసిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా నయం చేయవచ్చు. ప్రతి సంవత్సరం భారతదేశంలో సుమారు పది లక్షల మంది షుగర్ సంబంధిత సమస్యలతో చనిపోతున్నారు. షుగర్ వ్యాధి ఉన్న వారిలో గుండె సమస్యలు వచ్చే అవకాశం రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉంటుంది. వీరిలో చక్కెర స్థాయిలనే కాకుండా బీ.పి, కొలెస్ట్రాల్, అధిక బరువును కంట్రోల్ చేయడం ద్వారా గుండె సమస్యలను వాటి వల్ల కలిగే మరణాలను కొంతవరకు నివారించవచ్చు.

డయాబెటిక్ పేషంట్స్‌లో నొప్పిలేని హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఎక్కువ. అందుకే డయాబెటిక్ పేషంట్స్ అందరూ క్రమం తప్పకుండా 6నెలలు లేదా సంవత్సరానికి ఒకసారి ఈసీజీ, 2డి ఎకో, సిటి వంటి పరీక్షలు చేయించుకుంటే మంచిది. షుగర్ వ్యాధి ఉన్నవారిలో కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం కూడా చాలా ఎక్కువ. షుగర్ వ్యాధి ఉన్నవారిలో కంటి నరాలు దెబ్బ తినటం, చూపు మందగించటం వంటివి జరుగుతాయి కాబట్టి ఎవరికైతే షుగర్ వ్యాధి ఉంటుందో వారు క్రమానుసారంగా కంటి పరీక్షలు చేయించుకుంటే మంచిది.

పైన తెలిపినటువంటి దీర్ఘకాలిక సమస్యల నుండి నుండి కాపాడుకోవాలంటే సూపర్ స్పెషలిస్ట్ అయినటువంటి ఎండోక్రైనాలజిస్ట్ చికిత్స చాలా అవసరం.

కాబట్టి ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసి మంచి జీవనశైలిని అలవర్చుకోవటంలో భాగంగా ప్రతిరోజూ వ్యాయామం చేయటం, ధూమపానం, మద్యపానం ఆపేయటం, ఫాస్ట్ ఫుడ్స్ అలాగే హై కలరి ఫుడ్స్‌కి దూరంగా ఉండటం, తాజా పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం, మధుమేహం ఉన్నవారు తరచుగా షుగర్ పరీక్షలు చేయించుకోవడం వంటివి చేయడం ద్వారా మన దేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరగటాన్ని కొంతవరకు అరికట్టవచ్చు. పైన తెలిపిన దీర్ఘకాలిక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

- డాక్టర్ రాకేష్ బొబ్బా,
ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్,
రమేష్ హాస్పిటల్స్